Telugu Bhakti Pages
www.telugubhakti.com

# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - ధన్యాసి - ఆదితాళము

తారకమంత్రము కోరిన దొరకెను
ధన్యుడనైతిని ఓరన్నా
మీఱిన కాలుని దూతలపాలిటి
మృత్యువె యని నమ్మర యన్నా ॥ ॥తా॥

ఎన్ని జన్మముల నెంచి చూచినను
ఏకో నారాయణు డన్నా
అన్ని రూపులై యున్న పరమాత్ముని
నా మహాత్ము కథలను విన్న ॥ ॥తా॥

ఎన్నిజన్మముల జేసిన పాపము
లీ జన్మముతో విడునన్నా
అన్నిటికి కడసారి జన్మమిది
సత్యం బికబుట్టుట సున్న ॥ ॥తా॥

ధర్మము తప్పక భద్రాద్రీశుని
తనమదిలో నమ్ముచునున్న
మర్మము దెలిసిన రామదాసుని
మందిరమున కేగుచునున్న ॥ ॥తా॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/